# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 09 జులై, 2024 | పేజీలు : 06


## వన మహోత్సవంలో పాల్గొన్న అడ్లూరి




**ప్రజాపక్షం / బుగ్గారం :** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 75వ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున బుగ్గారం మండలం మద్దునూరు గ్రామంలో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంతో ఉండాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనమహోత్సవం పేరిట చెట్లను నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. నాటిన మొక్కలు అలాగే వదిలేయకుండా నీళ్లు, ఎరువులు అందించి చెట్లను పెరిగే విధంగా ప్రభుత్వ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 46 లక్షల చెట్లను నాటాలనే సంకల్పం చేపట్టాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత



### కలెక్టర్ సత్య ప్రసాద్

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలను అధిక ప్రాధాన్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు పి.రాంబాబు, రఘువరన్ లతో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 58 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి.రాంబాబు, రఘువరన్, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డిఒలు, మధు సుధన్, ఆనంద్ కుమార్, ఎన్. శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, పాల్గొన్నారు.

### ఇన్నోవేటర్ పోస్టర్ ఆవిష్కరణ

ఇంటింటా ఇన్నోవేటర్ పేరి ట ఏర్పాటు చేసిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆ విష్కరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ మీ రు ఏమైనా ఆవిష్కరణ చేసివు ంటే, తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ కు అన్ని వివరాలు టిఎస్ఐసి వాట్సాప్ నెంబర్ +91 9100678543కు ఆవిష్కరణ పూర్తి వివరాలు పంపించగలరని ఆయన తెలిపారు. అదనపు కలెక్టర్ రఘువరన్, ఆర్డీవోలు మధుసూదన్, ఆనంద్, శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో హనుమంతరావు, డిస్టిక్ మేనేజర్ మమత, డిస్టిక్ ఇన్నోవేటర్ కోఆర్డినేటర్ జలంధర్ పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టవద్దు

### కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ప్రజావాణి ఫిర్యాదులను అధికారులు వెంట వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఎంతో దూరం నుంచి సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తూ వస్తున్న బాధితులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను ప్రజల నుంచి స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును అధికారులు పరిష్కరించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని పెండింగ్‌లో పెట్టవద్దని, వారం వారం ఫిర్యాదులు పరిష్కరించుకుంటూ ముందుకు సాగాలని పేర్కొన్నారు. ప్రజావాణిలో 396 ఫిర్యాదులు వచ్చాయి. కరీంనగర్ మున్సిపల్ కార్యాలయానికి 59, ఆర్డీవో కార్యాలయానికి 23, సిపి కార్యాలయానికి 13, డిపివో కార్యాలయానికి 16, చిగురుమామిడి తహసీల్దార్ కార్యాలయానికి 24, కరీంనగర్ రూరల్ తహసీల్దార్ కార్యాలయానికి 19, కొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయానికి 17, హుజురాబాద్‌కు 14, వారధి సొసైటీకి 11 ధరఖాస్తులు వచ్చాయి. వీటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

### పోస్టర్ ఆవిష్కరణ

ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సంధర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ విధ్యార్థుల నుంచి మొదలు రైతులు, గృహిణులు, యువకులు ఇలా ప్రతి ఒక్కరికి అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. సొంతంగా చేసిన ఆవిష్కరణలను పంపించాలని సూచించారు. ఆవిష్కరణలకు సంబంధించిన నాలుగు ఫోటోలు, 100 పదాలు, రెండు నిమిషాలు నిడివి కలిగిన వీడియో, ఆవిష్కర్త పేరు, సెల్ ఫోన్ నెంబర్, ప్రస్తుత వృత్తి వివరాలు 9100678543 నెంబర్‌కు వాట్సాప్‌కు పంపించాలని సూచించారు. ఆసక్తి ఉన్న వారు ఆగస్టు 3లోగా పంపించాలని పేర్కొన్నారు. వచ్చిన ఆవిష్కరణల్లో ఉత్తమమైనవి ఎంపిక చేసి స్వాతంత్ర దినోత్సవం రోజున ప్రదర్శిస్తారని కలెక్టర్ తెలిపారు.

### అంధ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల అందజేత

తెలంగాణ దివ్యాంగుల కార్పోరేషన్ నుంచి మంజూరైన లాప్‌టాప్‌లను ముగ్గురు అంధ విద్యార్థులకు కలెక్టర్ పమేలా సత్పతి అందజేశారు. మౌనిక, హరీష్, సృజన్ రెడ్డి అనే అంధ విధ్యార్థులకు జిల్లా కలెక్టర్ ల్యాప్‌టాప్‌లను అందజేశారు. సకలాంగులకు ధీటుగా దివ్యాంగులు చదువులో రాణించాలని కలెక్టర్ సూచించారు. ఆయా కార్యక్రమాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్, డిఆర్‌వో పవన్ కుమార్, హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, ఏవో సుధాకర్, డీఈవో జనార్దన్‌రావు, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, ఈడీఎం శ్రీరామ్ శ్రీనివాస్ రెడ్డి, ఇంటింటా ఇన్నోవేటర్ కో ఆర్డినేటర్ మణిదీప్ తదితరులున్నారు.

## కంపు, సొంపులే ఇచ్చోడకు ఇంపు...

- అదే మహాభాగ్యం అంటున్న అధికారులు
- రోడ్డుపై నిల్వ ఉన్న మురుగు నీరు... నడిచేది ఎలా?
- పంచాయతీ అధికారులను ప్రశ్నిస్తున్న స్థానికులు

**ప్రజాపక్షం/ఇచ్చోడ :** పేరులో మేజర్... తీరులో బేజారు... అన్న చందంగా మారింది ఇచ్చోడ మేజర్ గ్రామ పంచాయతీ.. పన్నుల వసూళ్లపై చూపుతున్న శ్రద్ధ.. పలు కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో చూపలేకపోతున్నారని ఇచ్చోడ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీజనలు వ్యాధులు సంక్రమించకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని సమావేశాల్లో పదే పదే పాఠాలు చెబుతున్నారే తప్పా.. ఆచరణలో విఫలమవుతున్నారు. మండల కేంద్రమైన ఇచ్చోడలోని ఎస్సీ కాలనీ, కోజా కాలనీ, భాగ్యనగర్, సుభాశ్ నగర్, ఆశోక్ నగర్, రవీంద్ర నగర్, టీచర్ కాలనీ, రంజాన్ పుర, విద్యా నగర్ 1, విద్యానగర్ 2 , ఇంస్లాంపుర కాలనీలో అపరిశుభ్రత తాండవిస్తోంది. మురుగు కాలువల్లో చెత్తా చెదారం పేరుకుపోయి రోడ్లపై మురుగు నీరు నిల్వ ఉంటూ దుర్గంధం వెదజల్లుతుంది. పలు కాలనీలో రోడ్లపై నిల్వ ఉన్న మురుగు నీటిపై నడిచేదెలా అంటూ మహిళలు ప్రశ్నిస్తున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట ప్రధాన రహదారిపై మురుగు నీరు నిలిచిపోవడంతో పాదచారులు, వాహనదారులు పడరాని పాట్లు పడుతున్నారు. పోలీస్ స్టేషన్ సమీపంలో టిఫిన్ సెంటర్ ఉండటం.. అక్కడే టిఫిన్ తినడం.. హోటల్ యజ మానులు వ్యర్థ పదార్థాలు, అపరిశుభ్రత నీటిని ఈ రహదారిపై పార బోస్తున్నారు. దీంతో ఈ రోడ్డంతా నిత్యం దుర్గందం వెదజల్లుతూ అంటూ రోగాలకు నిలయంగా మారుతోంది. దీనిపై పంచాయతీ అధికారులకు విన్నవిస్తున్నా కూడా పట్టించుకోవడంలేరని కాలనీ వాసులు వాపోతున్నారు.




### రూ. కోట్లల్లో ఆదాయం..

ఇచ్చోడ మేజర్ జీపీకి ఏటేటా ఆదాయం పెరుగుతోంది. ఇంటి పన్నులు, జీపీ అద్దె గదులు, వార, దిన, మేకలు, పశువుల సంతల ద్వారా ఏటా రూ. కోటికి పైనే ఆదాయం సమకూరుతోంది. దీనికి తోడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఆదాయం వస్తూంది. అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. సమస్యను వివరిస్తే నిధులు లేవంటున్నారని, ఏటేటా వస్తున్న నిధులను ఏమీ చేస్తున్నారని యువతీ, యువకులు ప్రశ్నిస్తున్నారు. ఇచ్చోడ నడి బొడ్డున ప్రధాన రహదారి పక్కన ఉన్న మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తాను జేసీబీ సహాయంతో తొలగించి, మిగితా కాలనీలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగించకపోతుండటం పట్ల సవతి తల్లి ప్రేమను చూపుతున్నారని మండిపడు తున్నారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిస్తే మా కాలనీల పరిస్థితి ఎట్లా అంటూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు మేల్కొని అంటూ రోగాలు వ్యాపించకుండా రోడ్లపై నిల్వ ఉన్న మురుగు నీరు, పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగించే నివారణ పనులు చేపట్టాలనీ ఇచ్చోడ వాసులు కోరుతున్నారు.

# పోడు రైతుల సమస్యలు పరిష్కరించాలి



ప్రజాపక్షం/చెన్నూర్: గత 40 సంవత్సరాలుగా పోడు భూములు సాగు చేసుకుంటున్న పేద రైతులపై ఫారెస్ట్ అధికారుల అతి ఉత్సాహం సరైనది కాదని భారతీయ జనతా పార్టీ పెద్దపెల్లి పార్లమెంటరీ కన్వీనర్ నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని అటవీ శాఖ కార్యాలయంలో డివిజనల్ ఫారెస్ట్ అధికారికి పోడు భూముల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోటపల్లి మండలంలోని సుమారు 16 గ్రామాల పోడు రైతులను అటవీ అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారని, గత ప్రభుత్వ హయాంలో రైతులకు పట్టాలిచ్చిన భూములలో వ్యవసాయం చేసుకుంటే ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంతో పనిముట్లను తీసుకెళ్ళడం అన్యాయం అని అన్నారు. ఫారెస్ట్ అధికారుల ప్రతాపం పేద రైతులపై కాదని, కర్ర స్మగ్గర్ల పై చూపాలని, రైతులు వ్యవసాయం చేసుకోవడానికి అధికారులు సహకరించాలని ఆయన డిమాండ్ చేశారు. పోడు భూములు సాగు చేస్తూ తమ జీవనాన్ని గడుపుకుంటున్నారని అటువంటి పేద రైతులపై దౌర్జన్యం చేయడం సిగ్గుచేటు అని, ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు జోక్యం చేసుకొని పేద ప్రజలకు న్యాయం చేయాలని లేని పక్షంలో పేద రైతుల పక్షాన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కోటపల్లి మండల పార్టీ అధ్యక్షుడు రామయ్య, మాజీ ఎంపిపి సురేఖ, చెన్నూరు పట్టణ బిజెపి అధ్యక్షులు తిరుపతి, నాయకులు గర్రెపల్లి వెంకట నరసయ్య, కోటపల్లి మండల బిజెపి నాయకులు, పోడు రైతులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్ ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకున్న శకుంతల



ప్రజాపక్షం/ఆసిఫాబాద్ ప్రతినిధి : జూన్ 5 నుంచి 7 వరకు ఉత్తర ప్రదేశ్ లోని అయోధ్యలో జరిగిన 5 కెఎం వాకింగ్ ఇంటర్నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ 2024 ఈవెంట్‌లో ఆసిఫాబాద్ జిల్లా బుర్గూడ గ్రామానికి చెందిన వైరగాడే శకుంతల (48) పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచింది. వైరగాడే ఆనంద్ రావు (56) 5వ స్థానంలో నిలిచారు. 5 కెఎం వాకింగ్ టోర్నమెంట్‌లో పాల్గొని 2వ, 5వ స్థానంలో నిలిచిన శకుంతల ఆనంద్‌రావు దంపతులని సోమవారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ ప్రభాకర్ రావు శాలువాతో సన్మానించారు. అనంతరం అడిషనల్ ఎస్‌పి మాట్లాడుతూ ఈవయసులో కూడా ఉత్సాహంగా టోర్నమెంట్‌లో పాల్గొని ఘనత సాధించడం గొప్ప విషయమని అన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి

ప్రజాపక్షం/బోథ్ : ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి సందర్భంగా బోథ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఆ మహా నేతకు ఘన నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రిగా ఆ మహా నాయకుడు అమలు చేసిన సంక్షేమ పథకాలు ఆయనను ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిపిందని స్మరించుకున్నారు. బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, నాయకులు కుర్మే మహేందర్, ఇట్టెడి రాజు రెడ్డి, బోజన్న, అబూద్, మహమూద్, గూడురు వంశీరెడ్డి,అబ్రార్, శేఖర్, గంగారాం, రహీమొద్దిన్, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

**బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ గడ్డం వినోద్ ఆదేశానుసారం స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి (దివంగత మాజీ ముఖ్యమంత్రి) 75వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి, కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ రైతులకు ఉచిత కరెంటు, రుణమాఫీ, ఆరోగ్యశ్రీ లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరకాలం నిలిచిపోయే నాయకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలిపారు. రాష్ట్ర ఎస్‌సి సెల్ నాయకులు మల్లారపు చిన్న రాజం, టిపిసిసి రాష్ట్ర ఒబిసి సెల్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్, రాష్ట్ర మహిళా నాయకురాలు రోడ్డ శారద, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు బండి రాము, టౌన్ వైస్ ప్రెసిడెంట్ లెంకల శ్రీనివాస్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎస్‌సి సెల్, బిసి సెల్, మైనార్టీ సెల్ నాయకులు, యూత్ కాంగ్రెస్, సేవాధళ్ నాయకులు,మహిళాకాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.



## నూతన యంత్రాలతో ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలు రెట్టింపు



ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ : సంస్థలో నూతన యంత్రాల వినియోగంతో నిర్దేశిత లక్ష్యాలైన ఉత్పత్తి, ఉత్పాదకత గణనీయంగా రెట్టింపు అవుతుందని ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి అన్నారు. సోమవారం ఆయన నూతన 2 ఎస్‌డిఎల్ యంత్రాలను ఆర్‌కె5 గనిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ నూతన ఎస్‌డిఎల్ యంత్రాలను ప్రారంభించడం చాలా సంతోషమైన విషయం అన్నారు. నూతన యంత్రాల ద్వారా నిర్దేశిత లక్ష్యాలను తేలికగా సాధించడం జరుగుతుందని తెలియజేశారు. సుమారు 50 లక్షల రూపాయలతో ఒక్కో ఎస్‌డిఎల్ యంత్రం కొనుగోలు చేయడం జరిగిందని, వీటి ద్వారా సాధ్యమైనంత ఎక్కువ బొగ్గును ఉత్పత్తి చేస్తూ సంస్థకు లాభాల బాట వేయడానికి కృషి చేయాలని సూచించారు. శ్రీరాంపూర్ ఏరియాలో మరి కొన్ని నూతన యంత్రాలను త్వరలో తీసుకురావడం జరుగుతుందని పేర్కొన్నారు. ఏరియాకు చెందిన ఆర్‌కె 5, 6 గ్రూప్ గనులు అత్యంత ముఖ్యమైనవని కొనియాడారు. గత కొన్ని సంవత్సరాలుగా నిర్దేశిత లక్ష్యాలను సాధించడం అభినందించాల్సిన విషయమని, నూతన యంత్రాల వాడకం ద్వారా వార్షిక నిర్దేశిత లక్ష్యాలను సాధిస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మోత్కూరి కొమురయ్య, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఓటు జిఎం ఎవి. రెడ్డి, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎజిఎం ఫైనాన్స్ మురళీధర్, డిజిఎం పర్సనల్ అరవింద రావు, గని మేనేజర్ అబ్దుల్ ఖాదర్, గని రక్షణ అధికారి శివయ్య, గని పిట్ ఇంజనీర్ రాధాకృష్ణ, గని సంక్షేమ అధికారి రణదీప్ గౌడ్,పిట్ కార్యదర్శి నర్సింగరావు పాల్గొన్నారు.

## ముక్రా (కే)లో వైద్య శిబిరం

ప్రజాపక్షం/ ఇచ్చోడ : ఇచ్చోడ మండలంలోని ముక్రా (కే) గ్రామం లో సీజనల్ వ్యాధులు సంక్రమించకుండా ముందస్తుగా సోమవారం స్థానిక ప్రభుత్వ వైద్యాధికారి ఆకుదారి సాగర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. జలుబుతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి మందు బిళ్లలను పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు అంటే వర్షకాలంలో సోకే వ్యాధుల గురించి, వ్యక్తిగత శుభ్రత, హ్యాండ్ వాష్, దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రత, మురుగు నీరు నిల్వ వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల రక్షణే షీ టీం ప్రధాన లక్ష్యం




మహిళలకు చట్టాల పైన అవగాహన సదస్సు

ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ ప్రతినిధి : మహిళల రక్షణే షీ టీం ప్రధాన లక్ష్యం అని, మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని షీ టీం ఇంచార్జ్ ఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలోని రెబ్బెన మండలంలో గల అన్నపూర్ణ హై స్కూల్‌లో, కాగజ్ నగర్ సబ్ డివిజన్ లోని కాగజ్ నగర్ పట్టణంలో గల జెడ్‌పిఎస్‌ఎస్ పెట్రోల్ పంప్ పక్కన గల హైస్కూల్లో షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. షీ టీం ఇంచార్జ్ ఎస్ఐ వెంకటేశ్వర్ మాట్లాడుతూ మహిళలు హింస, ఈవ్టీజింగ్, సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని, బాధితుల వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని, వీలైనంత త్వరగా వారికి న్యాయం చేకూరేందుకు పోలీస్ శాఖ ప్రయత్నిస్తుందని తెలియజేశారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని, అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు గానీ, షీ టీం ఆసిఫాబాద్ ఫోన్ నంబర్ 8712670564 కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, షీటీం సభ్యులు సునీత, రమాదేవి, స్వప్న, సునీత, ఆనంద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్

ప్రజాపక్షం/ మంచిర్యాల ప్రతినిధి: ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్‌లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 54 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్య అభ్యసించేందుకు దరఖాస్తుల స్వీకరణ

జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆర్. రమాదేవి

ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : విద్యా సంవత్సరం 2024కు గాను మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా విదేశాలలో ఉన్నత విద్య అభ్యసించేందుకు మైనారిటీ అభ్యర్థుల (ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలు) నుండి ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకం క్రింద దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆర్. రమాదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.డిగ్రీ (ఇంజనీరింగ్)లో 60 శాతం మార్కులు ఉండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయుటకు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 60 శాతం మార్కులు కలిగి పిహెచ్‌డి చేయాలనుకునేవారు మాత్రమే అర్హులని, అభ్యర్థులు స్ప్రింగ్ సీజన్ 2024 (జనవరి 1, 2024 నుండి జూలై 31, 2024) లో ఎంపిక చేయబడిన విదేశీ విశ్వవిద్యాలయాలలో అడ్మిషన్ పొంది ఉండాలని తెలిపారు. ఆ సక్తి గల అభ్యర్థులు తమ దృవపత్రాలతో ఆన్ లైన్ లో www.telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా ఆగస్టు 7వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత ప్రతులను జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో ఆగస్టు 27వ తేదీలోగా సమర్పించాలని తెలిపారు. ఆసక్తి, అర్హత కల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఇన్నోవేటర్ ద్వారా నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం

విడుదల చేస్తున్న కలెక్టర్

జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

ప్రజాపక్షం/ఆసిఫాబాద్: ప్రభుత్వం చేపట్టిన ఇంటింటా ఇన్నోవేటర్2024 కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాలనుండి ప్రజా ఉపయోగకరమైన ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారులు లోకేశ్వరరావు, కాసబోయిన సురేష్ లతో కలిసి ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం గోడ ప్రతులను ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం ద్వారా గ్రామీణ ఆవిష్కర్తలకు సాధికారత కల్పించడం జరుగుతుందని, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అద్భుతమైన ఆలోచనలు, ప్రాజెక్టులు రూపొందించిన అన్ని వర్గాల ఆవిష్కర్తల నుండి ఆవిష్కరణలను స్వీకరించడం జరుగుతుందని, గొప్ప ఆవిష్కరణలను ఎంపిక చేసి ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సంబంధిత ఆవిష్కర్తలకు అవార్డు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం జిల్లాకు ఒకరు చొప్పున యువ నిపుణులతో కూడిన ప్రత్యేక బృందాన్ని నియమించి ఇన్నోవేషన్ మిత్రాలుగా, 3 నెలల కాలానికి సమన్వయకర్తలుగా పనిచేసి జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజ సంస్థలు, గ్రామీణ ప్రజలతో సహా విభిన్న వాటాదారులతో నిమగ్నమై మారుమూల గ్రామాలకు కూడా ఆవిష్కరణ ప్రాముఖ్యతను తెలియజేస్తూ నూతన ఆవిష్కరణలను తీసుకురావడమే లక్ష్యం గా పనిచేస్తారని తెలిపారు. ఆవిష్కర్తలు దరఖాస్తులను నేరుగా వాట్సాప్ ద్వారా 9100678543 పంపించవచ్చని, దరఖాస్తులుఆవిష్కర్త పేరు, వయసు, ఫోటో, వృత్తి, చిరునామా, ఆవిష్కరణ పేరు, 100 పదాలతో ఆవిష్కరణ వివరణ, ఆవిష్కరణ సంబంధిత హై రిజల్యూషన్ కలిగిన 4 ఫోటోలు, ఆవిష్కరణ విధులను ప్రదర్శించే 2 వీడియోలు ఆగస్టు 3 తేదీలోగా పంపించాలని తెలిపారు.

# ప్రజలతో జిల్లా ఎస్పి ముఖాముఖి

**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్ :** ప్రజలకు అవసరమైనపుడు పోలీసు స్పందనపైనే ప్రదానంగా దృష్టసారిస్తానని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. సోమవారం స్థానిక పోలీ సు కార్యాలయంలో స్వయంగా ప్రజా ఫిర్యాదుల విభాగం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ఫిర్యాదుదారులు హాజరై సమస్యలను తెలియజేసి అర్జీలను సమర్పించారు. సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తగు ఆదేశాలు జారీ చేరు. ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలు నిర్భయంగా పోలీసు సేవలను వినియోగించుకుంతటూ, మూడో వ్యక్తి ప్రమే యం లేకుండా ఎలాంటి,పైరవీలు



లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులకు ప్రజలకు సంబంధాలు మెరుగుపరుస్తూ శాంతి భద్రతలు పరిరక్షిచాలనన్నారు. ప్రతి సోమవారం ప్రజాదివస్ కార్యక్ర మం ద్వారా సమస్యలుపరిష్కారింస్తున్నాము,అనుమాస్పద వ్యక్తులు కనబడినా,సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయిని దృష్టికి వచ్చిన,గంజాయి విక్రయం జరుగుతున్నా లేదా రావణ చేస్తున్న,వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేయాలి లేదా జిల్లా వాట్సప్ నెం.87126 59599 కు సమాచారం తెలియజేయాలని కోరారు.

## రోడ్డు పమాదంలో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/నేరడిగొండ :** మండల కేంద్రంలోని లక్కంపూర్ 44 జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ఘటనలో మృతి చెందాడని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.మృతునికి సంబంధించిన ఆనవాళ్లు లేకపోవడం,మనిషిని గుర్తుపట్టలేనంత ప్రమాదం జరిగినందున బోథ్ ఆసుపత్రికి తరిలించా శవాన్ని భద్రపరచడం జరిగిందని పేర్కొన్నారు.ఎవరైనా సంబంధిత వ్యక్తులు పోలీసులని సంప్రదించాలని ఎస్సై తెలిపారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి

**ప్రజాపక్షం/నేరడిగొండ :** కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ జయంతి ఉత్సవాలను మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బోథ్ ఇంచార్జ్ ఆడే గజేందర్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించరు.ఆయన చేసిన సేవలను కొనియాడుతూ స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో బోథ్ ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ ఆడే వసంతరావు,బ్లాక్ అధ్యక్షులు ప్రపోల్చందర్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,పాలాశంకర్,రైహిముద్దీన్,మౌలానా, ఇస్సాక్,లక్ష్మ ణ్,కుంట శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో చోరీ

**ప్రజాపక్షం/బైంసా:** బైంసా పట్టణంలో పద్మావతి కాలనీలోని శ్రీవెంకటేశ్వర దేవస్థానంలో ఆదివారం ఓ దుండగుడు అర్ధరాత్రి ఆలయంలో చొరబడి హుండీని పగలగొట్టి చోరీకి యత్నించాడు. ఆలయంలో నుంచి శబ్దాలు రావడంతో గమనించిన, గూర్క,స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకుని, దొంగను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరిలించారు.

## కెజిబివి నాన్ టీచింగ్ వర్కర్స్‌కు న్యాయం చేయాలి



**ప్రజాపక్షం/నిర్మల్‌రూరల్ :** నిర్మల్ జల్లాలో ని కస్తూర్బా,మోడల్ స్కూల్ లలో నాన్ టీచింగ్ వర్కర్స్ ను 61 సంవత్సరాలు దాటిన వారికి రిటర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి,కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.హరిత మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా కస్తూర్బా సిబ్బందిగా చాలీచాలని అతి తక్కువ వేతనాలతో పనిచేసే బాలికల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నటువంటి వారిని,61 సంవత్సరాలు దాటిన మహిళా సిబ్బందిని పనిల నుండి తొలగించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.కనీసం నెలకు 26 వేల వేతనం నాన్ టీచింగ్ వర్కర్స్ కు ఇవ్వాలని,కేజీబీవీలు ప్రారంభించినప్పటి నుండి బాలికల విద్యాభివృద్ధి కోసం కృషిచేసి వాటి బలోపేతానికై శ్రమించి,కేజీబీవీల తో పెంచకున్న అనుబంధానికి వారి సేవలను గుర్తించి వారి వృద్ధాప్యంలో గౌరవంగా జీవించే విధంగా 25 లక్షల రిటైర్మెంట్ బెన్ఫిట్ పెన్షన్ సౌకర్యం ఇచ్చి రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సుమన్ భాయ్, సుజాత, మారెమ్మ, భూలక్ష్మి ,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్‌లు స్వాధీనం చేయాలి




**ప్రజాపక్షం/బైంసా:** బైంసా పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే లక్కి డ్రా లబ్దిదారులకు ఇవ్వాలని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జె.రాజు డిమాండ్ చేశారు.బైంసా పట్టణ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి,కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ లు నిర్మాణం చేసి,గత సంవత్సరం లక్కీ డ్రా ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేశారు.కానీ ఇప్పటికీ లబ్దిదారులకు స్వాధీనం చేయలేదు,డబుల్ బెడ్ రూమ్ ఎన్నికల హామిగానే మిగిలి పోయింది.అవి అసాంఘిక కార్యకలాపాలకు నిలయలుగా మారాయని, ఇప్పటికి కనీస సౌకర్యాలయిన మంచినీరు,విద్యుత్,డ్రైనేజీ,రోడ్లు లేవు,ఇప్పటికయినా వాటిని ఇవ్వాలని,లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సత్యనారాయణ,అంబెడ్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గిరిధర్,జంగ్మే సతీష్,వఖీల్,ఎండి అఫ్ఫాన్,షైక్ మౌలా,బట్టి భాస్కర్, లక్ష్మ ణ్ పటేల్,కేశవ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వాసికి యంగ్ అచీవర్ ఇన్ఐకేర్ అవార్డు

**ప్రజాపక్షం/ముధోల్ :** ముధోల్ నియోజకవర్గం దేగాం గ్రామానికి చెందిన శేఖర్ కోనేకు విజన్ 20 20 ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో యంగ్ అచీవర్ ఇన్ ఐ కేర్ అవార్డును పంజాబ్ లోని లూథియానా క్రిస్టియన్ మెడికల్ కాలేజీలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు. ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్లో గత 15 సంవత్సరాల నుండి నేత్ర రంగంలో చేస్తున్న కృషికి ఈ అవార్డు లభించినట్లు సోమవారం తెలిపారు. వారిని జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## కొత్త రేషన్ కార్డుల సవరణాలపై ప్రభుత్వ ఆదేశాలు లేవు

### సోషల్ మీడియాలో వార్తలు నమ్మి మోసపోకండి



**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:** నిర్మల్ జిల్లా కేంద్రంలో స్థానిక మీసేవ సెంటర్లకు ప్రజలు బారులు తీరుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రకటన రాలేదని మీసేవ నిర్వాహకులు చెప్తున్నారు.ఇది ఇలా ఉండగా 2017 నుండి 2023 వరకు సవరణలో చేసుకున్న వారివి ఇంత వరకు ఏ యొక్క అప్లికేషన్ అప్రూవల్ కలేదని 2017 నుంచి రెవెన్యూ తహసీల్దార్ కోట కింద ఫుడ్ సెక్యూరిటీ సంబందించిన ఆన్లైన్ అప్లికేషన్స్ ఇంతవరకు రాలేదని తహసీల్దార్ అప్రూవల్ చేసిన తర్వాత సివిల్ సప్లయార్(డి.స్.ఓ) అధికారుల దగ్గరకు వెళ్తున్నారు.గత ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిగా ధోరాణితో ప్రవేట్,ప్రభుత్వ సేవలను అందిస్తున్న మీ సేవ నిర్వాహకులకు చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఆరు హామీల పథకానికి ఫుడ్ సెక్యురిటీ కార్డు ఖచ్చితంగా అవసరముండగా త్వరలో ప్రభుత్వ చొర్వతో బిలో పవర్టీలైన్ కింద ఉన్న వారికి తగు న్యాయం జరగాలని మీసేవ నిర్వాహకులు కోరుతున్నారు.

## అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీలు చెల్లించాలి : డిపో మేనేజర్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** విద్యార్థుల బస్ పాసులను పొందాటానికి ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఆర్టీసీకి అడ్మినిస్ట్రేటివ్ చార్జీలు చెల్లించి స్కూల్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి సోమవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు.డిగ్రీ యాజమాన్యం రెన్యువల్ కొరకు 5000,ఇంటర్ యాజమాన్యం 4000 రూపాయలతో టీజీఎస్ ఆర్టీసీ ఆదిలాబాద్ పేరు పై డిడి చెల్లించాలని వారు తెలిపారు.

## ఎంఎల్ఏ,ఎంపికి వినతి పత్రం అందజేసిన గ్రామస్థులు



**ప్రజాపక్షం/తానూర్ :** మండలంలోని ఝరి(బి0 గ్రామస్తులు ఎమ్మెల్యే రామారావు పటేల్,ఎంపీ నాగేష్ కు సోమవారం బైంసా పట్టణంలో వినతి పత్రం అందజేశారు.వర్షాకాలంలో వంతెన లేక వాహనాలు రాకపోకలు నిలిచిపోబడం,ఇబ్బందికరంగా ఉందని వంతెన నిర్మించాలని,తపాలా కార్యాలయం సౌకర్యం కల్పించాలని,దాదాపు 5వేల ప్రజలున్న బోల్సా,గ్రామానికి వెళ్లవలసి వస్తుందని,ప్రభుత్వ బడిలో ఉపాధ్యాయులు లేక వేరే గ్రామానికి విద్యార్థులు,వెళ్తున్నారు.కావున తప్పనిసరిగా,గ్రామంలో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని,ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని,గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో ఝరి(బి) విడిసి గ్రామస్తులు,బాలజీ పటేల్,మాజీ సర్పంచ్,చక్రధర్ పటేల్, సగ్గం దిగంబర్,అసం మాధవ్,గైక్వాడ్ సాయినాథ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో ముగ్గురికి గాయాలు



**ప్రజాపక్షం/బైంసా:** మండలంలోని సుంక్లి గ్రామంలో కుక్కలు ముగ్గరి పై దాడి చేసి తీవ్రంగా గాయపర్చాయి.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి ఆరుబయట నిదిరిస్తున్న సమయంలో గ్రామానికి చెందిన నర్స య్య,ముత్యం,సాగర లపై కుక్కలు దాడిచేసి తీవంగా గాయపర్చాయి.వారిని కుటుంబ సభ్యులు బైంసా ప్రభుత్వ ఆసుపత్రికి తరిలించారు.బైంసా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యులు చికిత్సలు అందిస్తున్నారు.

## మాజీ,ఎంపీపీ,జడ్పీటీసీ, ఎంపీటీసీలకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** మండలంలో తాజా మాజీ ఎంపీపీ కొంండ్రా రేఖ రమేష్,జడ్పీటీసీ రామయ్య,ఎంపీటీసీల్,కో ఆప్షన్ సభ్యులు ల ఐదు సంవత్సరాల పదవి కాలం ముగియడంతో మండల పరిషత్ అధికారులు పూలమాలు,చాలువ తో వారిని ఘనంగా సన్మానించారు.వారు మాట్లాడుతూ పదవిలో ఉన్నా లేకపోయినా మండల అభివృద్ధి కొరకు ఎల్లవేళలా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్,ఎంపీడీవో పుష్పలత,అల్లాడి వనజ,ఎంపీ ఓ శ్రీనివాస్ గౌడ్,ఏపివో జగన్,పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ అధికారులు,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంటు పాల్గొన్నారు.

# ఎస్ఐ శ్రీను మృతికి కారణమైన వారిని తక్షణమే అరెస్టు చేయాలి

### బహుజన్ సమాజ్ పార్టీ నిర్మల్ జిల్లా ఇంచార్జీ జగన్ మోహన్ డిమాండ్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆశ్వరావు పేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ మృతికి కారణమైన సీఐ జితేందర్ రెడ్డి,కానిస్టేబులను తక్షణమే అరెస్టు చేసి సర్వీస్ నుండి రిమూవ్ చేయవలసిందిగా బహుజన్ సమాజ్ పార్టీ నిర్మల్ జిల్లా ఇంచార్జ్ జగన్ మోహన్ డిమాండ్ చేశారు. మీడియాతో జిల్లా ఇంచార్జ్ అడ్వకేట్ జగన్ మోహన్ మాట్లాడుతూ సామాన్య ప్రజానీకానికి భరోసా కల్పిస్తూ వారికి రక్షణను ఇవ్వవలసిన పోలీస్ డిపార్ట్మెంట్ వారే అందులో పని చేసే అణగారిన వర్గాలపై కులవివక్ష చూపుతూ,ఆధిపత్య కుల అహంకారాన్ని ప్రదర్శిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నా రు.రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా కష్టపడి చదివి ఉద్యోగం సంపాదించిన కూడా వివిధ సంస్థలలో వివక్షత చూపడం సబబు కాదని,శాస్త్రీయంగా ఎంతో అభివృద్ధి చెందినప్పటికిని ఇప్పటికీ కుల వ్యవస్థ చూపడం దుర్మార్గమని అ న్నా రు. రాష్ట్రంలో మరల ఇటువంటి సంఘటనలు పునరావృ తం కాకుండా చూడాలని,ఉజ్వల భవిష్యత్తు ఉన్న పోలీసు అధికారి మరణించడం బాధకరం అని,ఎస్సై శ్రీ రాముల శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఎస్సై కుటుంబానికి ఉన్నత స్థాయి ప్రభుత్వ ఉద్యోగాన్ని,కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా,ఫాస్ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేసి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి తక్షణమే నిందితులకు శిక్ష పడే విధంగా ప్రభుత్వం చేయాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థి తండ్రిపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విద్యార్థి సంఘాల నాయకులు



**ప్రజాపక్షం/బాన్సువాడ :** నసురుల్లాబాద్ మండలంలోని బొమ్మన్‌దేవుపల్లి గ్రామంలోగల ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశానికై డబ్బులు వసూలు చేస్తున్నారని విద్యార్థి తండ్రి ప్రశ్నించినందుకు ఉపాధ్యాయురాలు భర్త విద్యార్థి తండ్రిపై దాడిచేయడాన్ని ఖండిస్తున్నామని, విద్యార్థి తండ్రిపై దాడిచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం విద్యార్థి సంఘాల నాయకులు ఆర్డివో రమేష్ రాథోడ్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు రాఘువ, పుట్ట భాస్కర్, రవీందర్ గౌడ్, సాయితేజ, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**ప్రజాపక్షం / బాన్సువాడ :** బాన్సువాడ పట్టణంలోని తాడ్కోల్ చౌరస్తాలో సోమవారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజుకు పదవి ఉత్తర్వులు రావడంతో కాంగ్రెస్ శ్రేణులు టపాసులు కాల్చి మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన కాసుల బాలరాజుకు పార్టీ అధిష్టానం గుర్తించి పదవి కట్టబెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని నమ్ముకుని నడిచిన నాయకుని గుర్తించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ జంగం గంగాధర్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, వైస్ ఛైర్మన్ జుబేర్, నాయకులు అంజిరెడ్డి, అజీమ్, కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ నార్ల సురేష్ గుప్తా, నాగులగామ వెంకన్న గుప్తా, చంద్రశేఖర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండి పర్యటనను విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/చందుర్తి :** కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ పర్యటన సిరిసిల్లా నియోజక వర్గ పర్యటన విజయవంతం చేయాలని చందుర్తి బీజేపి శ్రేణులు పొచెట్టి రాకేశ్ సోమవారం పిలుపునిచ్చారు.పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంగళవారం హోంశాఖ సహాయమంత్రి వస్తున్నట్లుగా ఆయన పర్యటన విజయవంతం చేయాలని కోరారు.మండల ప్రజలు కార్యకర్తలు హాజరుకావాలన్నారు.వేములవాడ నియోజకవర్గానికి వస్తున్న శుభసంధర్భంగా బండిసంజయ్ కుమార్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.వేములవాడలో కృతజ్ఞత సభ ఉంటుందని బండిసంజయ్‌కుమార్ పాల్గొంటారని చెప్పారు.అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య,సిరికొండ శ్రీనివాస్,మండల ప్రదాన కార్యదర్శి తిరుపతి,వంకాయల కార్తిక్ తదీతరులు పాల్గొన్నారు.

## పల్లెప్రకృతి వనం గేటు మరమ్మతు చేయాలి






**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పల్లెప్రకృతి వనం ప్రవేశద్వారం గేటు మరమ్మత్తు చేయకుండా గత కొన్నిరోజులుగా జాప్యం చేయడంతో ప్రకృతిని కొందరు యువకులు వికృతంగా చేస్తున్నారని పల్లెప్రకృతి కాపలగా ఉంటున్న రాజిరెడ్డి మీడియాతో వెళ్ళగక్కాడు.వర్షకాలంతో పాటుగా ఈదురుగాలులు,గేటును ఆష్టానుసారంగా వాడకంతో ప్రవేశద్వారం యొక్క కుడిపక్క గేటు నెలకొరిగింది.దీంతో ఉన్న ఒకద్వారం ద్వార ప్రవేశం చేసి కొంత మంది యువకులు దూమపానం చేస్తున్నారో,గంజాయి సేవనం చేస్తున్నారో అర్థం కావడంలేదని విస్తుపోయాడు,అధికారులు విన్నవిస్తే గేటు మరమ్మత్తు చేసిస్తామని రెండు నెలలు గడుస్తున్నా ఎవరు పట్టించుకోవడం లేదన్నారు.లోపల ఉన్న ఓపెన్ జిం పరికరాలు విరిగాయని ఇదే పనిగా వాటిని కూడా రిపేరు చేయించాలని అక్కడికి వచ్చే ఉదయం,సాయంత్రం కాలంలో వాకింగ్ చేసే వారు చెబుతున్నారు.ఇదే విషయమై ఎల్లారెడ్డిపేట ఈవో దేవరాజును ప్రజాపక్షం ప్రతినిధి వివరణ కోరింది.అక్కడ గత కొంతకాలంగా కరెంట్ సప్లై లేదని అదికాగానే కరెంట్‌తో వెల్డింగ్ పని ఉంటుందని జవాబిచ్చారు.అక్కడి లైన్లు సరిలేవని త్వరలోనే మరమ్మత్తు చేస్తామని ఏఈ బదులిచ్చారు.అంతేకాకుండా పోలీసులు కూడా అప్పుడప్పుడు దృష్టిపెట్టాలని కోరుతున్నారు.గంజాయి సేవనం చేసేవారిని బెదిరిస్తే ఏమౌతుందోనని రాజిరెడ్డి భయంతో చెప్పారు.అధికారులే పట్టించుకోగా లేనిది నేను ఏంచేయాలని పల్లెప్రకృతి కావలిగా ఉంటున్న వ్యక్తి అన్నారు.ఇరవై నాలుగు గంటలు గేటు ఓపెన్ ఉండటంతో అసాంఘీక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉందన్నారు.ప్రభుత్వం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు,క్రీడలు జరుగుతాయని పల్లెప్రకృతిని కాపాడుకోవాలసిన అవసరం ఎంతైన ఉందని మండల ప్రత్యేకాధికారి దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించాలి

ఆర్.జీ-3 జిఎం సుధాకర రావు



**ప్రజాపక్షం/రామగిరి :** ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని ఆర్.జీ3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు అన్నారు.రామగుండం3 ఏరియాలోని ఓసిపి1 ఉపరితల గని ఫేస్2 భద్రకాళి ఆలయ ప్రాంగణములో సోమవారము నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్.జి3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు ముఖ్యఅతిథిగా పాల్గొని వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు, ఉద్యోగులు సుమారు 300 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ పర్యావరణాన్ని పరిరక్షించడానికి ఎన్నో పర్యావరణహిత కార్యక్రమాలు చేపట్టి, ఉద్యోగులచేత లక్షలాది మొక్కలను నాటించడం, వాటిని సంరక్షించడం జరుగుతుందని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా సుమారుగా 18 వేల మొక్కలను స్వయంగా నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ పురస్కారం అందుకున్న సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ మార్గదర్శకత్వంలో సింగరేణి వ్యాప్తంగా మొక్కలను నాటించి వనాలను సైతం పెంచుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణ, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం.రామచంద్రారెడ్డి, ఐఎన్టియుసి ప్రతినిధి గడ్డం తిరుపతి, అధికారుల సంఘం అధ్యక్షులుసి.హెచ్.వెంకటరమణ, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర బాబు, ఫారెస్ట్రీ డీజీఎం బానోత్ కర్ణ, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి లతోపాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ ఇండియా మాదిరిగా వేతనాలు చెల్లించాలి



**ప్రజా పక్షం/రామగిరి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఎన్నికల ముందు ప్రభుత్వం ఏర్పాటు అనంతరం కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ ఇండియా మాధురిగా వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చిందని వెంటనే అమలు చేయాలని కోరుతూ రామగిరి తాసిల్దార్ రామచంద్రరావుకు ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పటేల్ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు మరియు మంత్రులు వారి పర్యటన సందర్భంగా కాంట్రాక్టు కార్మికులకు కోల్ ఇండియా వేతనాలు ఇప్పిస్తామని లేదా జీవో 22 అమలు చేయిస్తామని కార్మికులకు హామీ ఇచ్చి నేటికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడు నెలలు అవుతున్నప్పటికీ ఈ యొక్క కార్మికుల వేతనాల సమస్యలను పరిష్కరించనందున సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కోల్ బెల్ట్ జిల్లా కలెక్టర్లకు ఆర్డిఓ లకు ఎమ్మార్వోలకు వీరి హామీని అమలు చేయించాలని వినతి పత్రాలు ఇవ్వాలని సంఘం నిర్ణయం లో భాగంగా వినతి పత్రం అందజేసి ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కాంట్రాక్ట్ కార్మికులకు తగు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో పి. మనోహర్, పి. రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న కోడెల వితరణకు అనూహ్య స్పందన

**ప్రజాపక్షం/వేములవాడ :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి భక్తులు సమర్పించిన కోడెల వితరణ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించినట్టు ఆలయ ఈవో వినోద్ రెడ్డి తెలిపారు. ఈ నెల 3 నుండి 10 వరకు భక్తుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తామని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను కంప్యూటరీకరణ చేసి వరుస క్రమంలో లబ్ధిదారులకు ఫోన్ చేసి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు సుమారుగా 2500 దరఖాస్తులు రైతులను వచ్చినట్లు అన్ని కోడెలు గోశాలలో నిల్వ లేకపోవడంతో భక్తులు సమర్పించిన కోడేలను వరుస క్రమంలో రైతులకు అందజేస్తామన్నారు. అందరికీ ఒక మారుగా ఇవ్వడానికి వీలుపడదని, కోడెలు లేవని, ఎవరు పనులు మానుకొని దేవాలయానికి ఆఫీస్ వద్దకు రావద్దని మీకు దేవాలయం నుండి ఫోన్ చేసి సమాచారం అందించినప్పుడు మాత్రమే వచ్చి వరుస క్రమంలో కోడేలు తీసుకొని వెళ్లాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## వన మహోత్సవాన్ని విజయవంతంగా పూర్తి చేయాలి

కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్



**ప్రజాపక్షం/కామారెడ్డి జిల్లా ప్రతినిధి:** జిల్లాలో వన మహోత్సవ కార్యక్రమాన్ని జిల్లా మొత్తం విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ జిల్లా మొత్తం 17.88 లక్షల మొక్కలను నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని, ఇందుకు తగ్గట్టు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతీ శాఖ వారు మీకు ఇచ్చిన టార్గెట్లను పూర్తిచేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకల హాస్టళ్ళలో మొక్కలు నాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డీఆర్‌డీఓ చందర్, డీపీఓ శ్రీనివాసరావు, సీపీఓ రాజారాం, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ దయానంద్, డీఏఓ భాగ్యలక్ష్మి, ఏఓ మసూర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఓడేడు మానేరు వాగు వద్ద తెగిన తాత్కాలిక రోడ్డు



**ప్రజాపక్షం /ముత్తారం :** పెద్దపల్లి జిల్లా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలను కలిపే ముత్తారం మండలంలోని ఓడేడు మానేరు వాగు పై తాత్కాలికంగా వేసిన మట్టి రోడ్డు మానేరు వాగులో గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు ఓడేడు గర్మిళ్లపల్లి మధ్య వాగుపై గ్రామస్తులు నిర్మించిన తాత్కాలిక మట్టి రోడ్డు ఎగువ ప్రాంతాల నుండి వచ్చిన వరద కారణంగా కొట్టుకుపోయింది. ఈ రోడ్డు కొట్టుకుపోవడంతో ఇరు జిల్లాల గ్రామాలైన ఓడేడు, గర్మిళ్లపల్లి గ్రామాలకు రాకపోకలు అంతరాయం ఏర్పడింది. ఇంకా ఇలానే వర్షాలు కురిస్తే వాగు దాటి వచ్చే పరిస్థితులు లేవని గ్రామస్థులు వాపోతున్నారు.

## బావిలో గుర్తుతెలియని మహిళా మృతదేహం



**ప్రజాపక్షం/ ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని కాసర్ల గడ్డ నుండి పారుపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి గుర్రాల వాగు వద్ద దుండ్రు రవి కుమార్ అనే రైతుకు చెందిన వ్యవసాయ బావిలో సోమవారం ఒక గోనెసంచి బరువుతో బావిలో పైకి తేలి ఉండడాన్ని చూసిన భూమి యజమాని రవికుమార్ స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు స్థానిక పోలీసులకు సమాచారం అందించగా ముత్తారం ఎస్సై మధుసూధన్ రావు పోలీస్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి వచ్చి బావిలో పైకి తేలి ఉన్న గోనెసంచిని పైకి లేపి చూడగా సంచిలో మహిళ మృతదేహాన్ని గుర్తించారు.మృతురాలి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా సంఘటన స్థలాన్ని మంథని సీఐ వెంకటేశ్వర్లు, ముత్తారం ఎస్సై మధుసూధన్ రావు మహిళ మృతి పై విచారణ చేపడుతున్నారు. కాగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంథని కి తరలించారు.

## గ్రూప్-1 మెయిన్స్‌కు అర్హత సాధించిన పిట్లం వాసులు



**ప్రజాపక్షం/పిట్లం:** టీజీపీఎస్సీ గ్రూప్1 ఫలితాలను టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే. గ్రూప్1 మెయిన్స్‌కు 31382 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. వీరికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అర్హత సాధించిన వారిలో కామారెడ్డి జిల్లా పిట్లం మండలం తిమ్మానగర్ గ్రామానికి చెందిన జోషికిషోర్, అనిల్‌గౌడ్ తండ్రి దామరంచ సత్యనారాయణగౌడ్‌సునితలు ఉన్నారు. కిషోర్ ప్రస్థుతం హాస్టల్ వెల్ఫేర్ అధికారిగా విధులు నిర్వహిస్తుండగా అనిల్‌గౌడ్ కమర్షియల్ ట్యాక్స్‌లో ఆక్టోగా ఉన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం



**ప్రజాపక్షం/కొత్తపల్లి** : బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు సన్మానం చేశారు. కరీంనగర్ రూరల్ మండలంలోని చర్ల భూత్కూర్ గ్రామంలో యుపిఎస్ పాఠశాలలో గత తొమ్మిది సంవత్సరాల నుంచి సేవలందించి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. అనంతరం శాలువాతో సత్కరించారు. నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో యుపిఎస్ హెచ్ఎం భారతి, నగునూర్ హెచ్ం, చామనపల్లి హెచ్ఎం, గ్రామ మాజీ సర్పంచ్ రమణారెడ్డి, మాజీ ఎంపిటిసి బుర్ర తిరుపతి, ఫ్యాక్స్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, గ్రామా మాజీ సర్పంచ్ అంజయ్య, మాజీ వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి రహీద్, మహిళా సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

## కల్యాణ మంటపాలకు రూ.1.25 కోట్లు మంజూరు

**ప్రజాపక్షం / నందిపేట్** : నందిపేట్ మండలంలో అసంపూర్తిగా మిగిలిపోయిన కళ్యాణ మండపాలకు రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క 1.25 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ఆర్మూర్ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి వినయ్ రెడ్డి తెలిపారు. కౌల్‌పూర్ గ్రామంలో ఎస్‌సి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ పొడగింపునకు 50 లక్షలు, నందిపేట్‌లోని గౌడ కళ్యాణ మండపానికి 25 లక్షలు, పద్మశాలి కళ్యాణ మండపానికి 25 లక్షలు, మైనార్టీ మండపానికి 25 లక్షలు మంత్రి మంజూరు చేశారని వినయ్ రెడ్డి తెలపారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసినందుకు మంత్రి సీతక్కకు ధన్యవాదాలు వినయ్‌రెడ్డి తెలిపారు.

## నరేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన దండి రవీందర్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా నియమితులై బాధ్యతలు తీసుకున్న సంధర్బంగా సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దండి రవీందర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సంధర్బంగా కోమటిరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## 28న ఊర పండగ

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్** : జిల్లా కేంద్రంలో ఆశాఢ మాసంలో అనవాయితీగా జరుపుకునే ఊర పండగ ఈనెల 28న నిర్వహించనున్నామని సర్వసమాజ అధ్యక్షులు యెండల లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారి బోనాల పండగ రోజున జరుపుకునే ఊర పండగ గురుపౌర్ణమి రావటంతో మరుసటి రోజు ఆదివారం ఈనెల 28న ఊర పండగ జరుపుకోవాలని సర్వసమాజ్ కమిటీ సమావేశంలో నిర్వహించటం జరిగిందన్నారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున జరిగే ఊర పండగలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొందగలరని తెలిపారు.

## పిల్లలకు పుస్తకాల బరువును తగ్గించండి



**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్** : ప్రైవేట్ పాఠశాల వద్యార్థులకు పుస్తకాల బరువును తగ్గించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విఘ్నేష్ అన్నారు. సోమవారం ప్రజాపాలనలో భాగంగా జిల్లా కలెక్టర్‌కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రైవేట్ విద్యార్థుల పుస్తకాల బరువును తగ్గించాలని జిఓ 22ను అమలు పర్చాలని, క్యాపిటల్ ఫీజు డోనేషన్ల పేరిట తల్లిదండ్రుల పీడిస్తున్న తదితర విషయాలపై మెమోరాండంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుకు సమర్పించి మాట్లాడారు. జిల్లాలో పలు ప్రైవేట్ స్కూల్‌లో ప్రభుత్వ జీఓలను తుంగలో తొకిక్క తమ ఇష్టానుసారంగా ఫీజులు, పుస్తకాల విక్రయాలు, డోనేషన్ల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని పీల్చే జనగలుగా తయారయ్యారన్నారు. జిల్లాలో ఫీజు నియంత్రణ కమిటీకి చైర్మన్ కలెక్టర్ వ్యవహరిస్తారని గుర్తు చేశారు. అంతేగాకుండా ప్రతి స్కూల్ తల్లిదండ్రుల కమిటీని ఏర్పాటు చేసి ఫీజులను డిస్‌ప్లే చేసేలా ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులను అతిక్రమించే ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మహేష్, యూనివర్సిటీ నాయకులు దినేష్, నగర ఉపాధ్యక్షులు ఆజాద్ పాల్గొన్నారు.

## భూమిని ఆక్రమిస్తున్నారని తహసీల్దార్‌కు ఫిర్యాదు



**ప్రజాపక్షం/చిగురుమామిడి** : తమకు కేటాయించిన ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినట్లు కురుమ సంఘం నాయకులు ములుపాల తిరుపతి, వరగాల ఐలయ్య, మలుపాల కొమురయ్యలు తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలో కురుమ సంఘం నాయకులు విలేకరులతో మాట్లాడుతూ రామంచ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 455/బి/93లో గల దాదాపు 10 ఎకరాల భూమిని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తమ కురుమ కుల సంఘానికి కేటాయించిందని పేర్కొన్నారు. దాదాపు 500 మంది కుర్మ కులస్తులు గొర్రెలు, మేకలపై ఆధారపడి జీవిస్తున్న తమకు కాంగ్రెస్ ప్రభుత్వం మూగజీవాల పశుగ్రాసం కోసం కేటాయించిందన్నారు. ఆ స్థలంలోనే తమ తాతలు, ముత్తాతల సమాధులు సైతం ఉన్నాయన్నారు. వాటిని ధ్వంసం చేసి తమను ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రామంచ గ్రామానికి చెందిన దర్శనం రాందాసు, రాజమౌళి, పెద్ద నరసయ్యలు అకారణంగా ఆ భూమిలోకి ప్రవేశించి కబ్జా చేసేందుకు ప్రయత్నించారని కురుమ సంఘం సభ్యులు తెలిపారు. వారిని అడ్డుకుని తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశామని, వెంటనే విచారణ చేసి వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో కుర్మ సంఘం అధ్యక్షుడు ములుపాల తిరుపతి, కార్యదర్శి పెద్ది సంపత్, ములపాల కొమురయ్య, వరగాల ఐలయ్య, ములుపాల కొమురయ్య, ములుపాల నరసయ్య, చిగుర్ల రవి, ములుపాల రోహిత్ తదితరులున్నారు.

## నృసింహుడిని దర్శించుకున్న కొప్పుల



**ప్రజాపక్షం/ధర్మపురి** : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని సోమవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దర్శించుకున్నారు. ప్రధానాలయంలో జరిపిన ప్రత్యేక పూజలలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆశీర్వచన మండపంలో వేదపండితులు, అర్చకులు మాజీమంత్రి కి ఆశీర్వచనం అందించారు. ఆలయ ఈఓ సంకటాల శ్రీనివాస్ స్వామివారి శేషవస్త్రంతో మాజీమంత్రి ని సన్మానించి, లడ్డూ ప్రసాదం అందజేశారు.

**మున్సిపల్ చైర్‌పర్సన్‌కు పరామర్శ**

ధర్మపురి పురపాలక సంఘం అధ్యక్షురాలు సంగి సత్తెమ్మకు ఇటీవల మోకాలుకు శస్త్ర చికిత్స జరగగా సోమవారం మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ఆమెను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, ఏఎంసీ మాజీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అయ్యోరి రాజేష్, అక్కనపెల్లి సునీల్ కుమార్, కౌన్సిలర్లు సయ్యద్ యూనుస్, తరాళ్ల కార్తీక్, గుర్రాల సుధాకర్, నాయకులు సంగి శేఖర్, వేముల నరేష్, అనంతుల లక్ష్మణ్ పాల్గొన్నారు.

## నూతన చట్టాలపై అవగాహన

**ప్రజాపక్షం / గొల్లపల్లి** : దేశంలో జూలై 1 నుండి కొత్త న్యాయ చట్టాలు అమలులోకి వచ్చిన సందర్భంగా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో ఎస్ఐ చిర్ర సతీష్ గ్రామ ప్రజలకు నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై సతీష్ చెప్పిన ప్రకారం దాదాపు 150ఏళ్లుగా అమలులో ఉన్న ఇండియన్ పీనల్ కోడ్(ఐపిసి) స్థానంలో భారతీయ న్యాయ సంహిత( బిఎన్ఎస్), క్రిమినల్ ప్రోసిజర్ కోడ్(సిఆర్‌పిసి) స్థానంలో భారతీయ నాగరిక్ సురక్ష సంహిత(బిఎన్ఎస్ఎస్), ఇండియన్ ఎవిడెన్స్ ఆక్టు(ఐఈఏ) స్థానంలో భారతీయ కక్ష ఆదినీయం( బిఎస్ఏ) వచ్చిందని తెలిపారు. కంప్యూటర్ వ్యవస్థలో అవసరమైన మార్పులు చేశారని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత పారదర్శకంగా న్యాయ విచారణ చేసేందుకు చట్టాలు ఊతమిస్తాయని కేంద్ర ప్రభుత్వం చెబుతుందని తెలియజేశారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల పరిష్కారానికి కొత్త చట్టాల్లో అధిక ప్రాధాన్యమిచ్చారని అన్నారు. అదే విధంగా సైబర్ నేరాలు, గంజాయి వలన కలుగు అనర్థాలు, డయల్ 100, ట్రాఫిక్ నిబంధనల గురించి వివరించారు. అనంతరం మల్లన్నపేట గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మల్లిఖార్జున స్వామిని ఎస్ఐ సతీష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి తమ్మల రాజేందర్, ఆలయ చైర్మన్ తమ్మల కాంతయ్య ఎస్ఐకి తీర్థప్రసాదాలు అందజేయగా, భీమ సంతోష్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సతీష్, మాజీ ఉప సర్పంచ్ కిషోర్, భీమా సంతోష్, హెడ్ కానిస్టేబుల్ గణేష్, హోంగార్డు శ్రీనివాస్, అనంతుల మహేష్ పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఎల్‌ఓసి అందజేత




**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన విజయ్ కుమార్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మంజూరు చేసిన రూ.2.50 లక్షల ఎల్‌ఓసిని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కనకం రవీందర్, పవన్ కుమార్, హరీష్ తదితరులున్నారు.

## అధికారుల సహకారం మరువలేనిది

**ప్రజాపక్షం/శంకరపట్నం** : మండల అభివృద్ధిలో అధికారుల సహకారం మరువలేనిదని ఎంపిపి ఉమ్మెంతల సరోజన, జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఎంపిడివో కార్యాలయంలో మండల పరిషత్ సభ్యుల పదవీకాలం ఈ నెల 3న ముగిసిన సంధర్బంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎంపిటిసిలందరూ ఒక కుటుంబంలా పార్టీలకతీతంగా సహకారం అందించారని, అధికారుల సమన్వయంతో మండలాన్ని అభివృద్ది చేశామన్నారు. అనంతరం అధికారులు ఎంపిటిసిలను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఎంపిడివో శ్రీవాణి, ఎంపివో బసీరుద్దీన్, సూపరిండెంట్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట సదాశివ రెడ్డి, ఏపివో శారద, ఏఈలు మొగిలి తిరుపతి, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

## ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా?

**ప్రజాపక్షం/శంకరపట్నం:** రోడ్డుపైకి వచ్చే విధంగా టేలాలు, , రేకులు వేసిన కారణంగా ఇటీవల జరిగిన ప్రమాదాల్లో అమాయకుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా? అంటూ అధికారులతో మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సముద్రాల సంపత్ వాగ్వివాదానికి దిగారు. కేశవపట్నం మెయిన్ రోడ్డు కిరువైపులా దుకాణాల ముందు రేకులు, కొంతమంది టేంతమంది ఏర్పాటు చేశారని, తొలగించాలంటూ అధికారులు 2 నెలల క్రితం వ్యాపారులకు అధికారులు నోటీసు ఇచ్చిన విషయం విధితమే. ఈ క్రమంలో నిబంధనలు పాటించకుండా కొంతమంది నామమాత్రంగా రేకులు తొలగిస్తున్నారని, సముద్రాల సంపత్ శంకరపట్నం ఎంపిడివో శ్రీవాణి, ఎంపివో బసీరుద్దీన్‌తో మాట్లాడారు. 50 ఫీట్ల నిబంధన మేరకు తొలగిస్తామని ఎంపిఓ స్పష్టం చేశారు.

## ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించాలి



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి** : జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన ధర్నాచౌక్ వద్ద నిత్యం జిల్లా నలుమూలాల నుంచి వివిధ రాజకీయ పార్టీలతో పాటు పలు సమస్యలపై బాధితులు వచ్చి ధర్నా, రాస్తారోకోలు నిర్వహిస్తారు. ఉద్యోగులలో మహిళలు, వృద్ధులు, ఎక్కువసంఖ్యలో పాల్గొనే ఈ ధర్నాచౌక్ వద్ద మౌలిక వసతులైన మంచినీరు, టాయిలెట్లు నిర్మించాలని కోరుతున్నారు. సోమవారం ఐఎఫ్‌టియు బీడీ కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనగా టాయిలెట్లు, మంచినీరు లేక పోవటంతో ఇబ్బందులు పడ్డారు. ఇకనైనా అధికారులు, నాయకులు స్పందించి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు.

## నిత్య కల్యాణానికి మంగళసూత్రములు అందజేత

**ప్రజాపక్షం / ధర్మపురి** : జగిత్యాల జిల్లా ధర్మపురి పుణ్యక్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానంలో ప్రతీ రోజూ నిర్వహించే స్వామివారల నిత్యకళ్యాణములో ఉపయోగించాల్సిందిగా కోరుతూ సోమవారం హైదరాబాద్ కు చెందిన భక్తులు రెండు బంగారు మంగళసూత్రములు అందజేశారు. హైదరాబాద్ కు చెందిన దాతలు శృతి ప్రీతి, సునీత, సత్యవతి, సరిత, సరళ లు సుమారు రూ. 4 లక్షలు విలువచేసే రెండు మంగళసూత్రాలను ప్రత్యేక పూజలనంతరం ఆలయ కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్ కు అందించారు. దాతలను ఆలయ పక్షాన ఈఓ శ్రీనివాస్ శేషవస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదం అందజేశారు.

